

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జిల్లాలోని 30 చైల్డ్ కేర్ హోమ్స్‌కు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్

- దత్తత మాసంలో భాగంగా, దత్తతపై అవగాహన కల్పించే పోస్టర్ విడుదల
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 5, ప్రభాతవార్త :** నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జిల్లాలోని 30 చైల్డ్ కేర్ హోమ్స్‌కు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్‌ను ఇవ్వడం జరిగింది. నెల్లూరు జిల్లాలోని మొత్తం 30 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ (పిల్లల సంరక్షణ వసతి గృహాలు)కు బుధవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఫైనల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ చట్టం-2015 ప్రకారం ప్రతి చైల్డ్ కేర్ హోమ్ అన్ని అవసరమైన వసతులతో పిల్లల భద్రత, ఆరోగ్యం, విద్య, ఆహారం, మానసిక అభివృద్ధి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని నిబద్ధతతో నిర్వహించబడాలి అని తెలిపారు. అదే విధంగా, ఈ కార్యక్రమంలో దత్తత మాసంలో భాగంగా, దత్తతపై అవగాహన కల్పించే పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ సాధికారిత అధికారిని బి. హేనాసుజన్, జిల్లా ప్రొబేషన్ అధికారి. ఫరూక్ బాషా, జిల్లా బాలల సంరక్షణ అధికారి, బి. సురేష్, సుమలత, సమత మిషన్ వత్సల్య సిబ్బంది, అలాగే చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి నారా లోకేష్ దగదర్తి రాక

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 5, ప్రభాతవార్త :** రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం దగదర్తికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 6 గంటలకు మంత్రి నారా లోకేష్ ఉండవల్లిలోని నివాసం నుంచి బయలుదేరి 9.30 గంటలకు కావలి నియోజకవర్గం దగదర్తికి చేరుకుంటారు. దగదర్తిలో ఏపీ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దివంగత మాలేపాటి సుబ్బానాయుడు నివాసానికి చేరుకుని కుటుంబసభ్యులను పరామర్శిస్తారు. అనంతరం ఉదయం 11 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2.30 గంటలకు రాష్ట్ర సచివాలయానికి చేరుకుంటారు.

## నేడు మంత్రి ఎన్ఎండి ఫరూక్ నెల్లూరు రాక

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 5, ప్రభాతవార్త :** రాష్ట్ర న్యాయ, చట్టం, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ నెల్లూరు, దగదర్తిలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సాయంత్రం 3 గంటలకు నంద్యాల నుంచి బయలుదేరి రాత్రి 7 గంటలకు నెల్లూరు ఆర్అండ్‌బి అతిథి గృహానికి మంత్రి ఫరూక్ చేరుకుంటా రు. గురువారం ఉదయం 8 గంటలకు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 8.30 గంటలకు బయలుదేరి 9.30 గంటలకు దగదర్తికి చేరుకుని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌తో కలిసి స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు దగదర్తి నుంచి నంద్యాలకు బయలుదేరివెళ్తారు.

## మెడికల్ కళాశాలల ప్రవేటికరణను అడ్డుకోవాలి



**కావలి, నవంబర్ 5, ప్రభాతవార్త :** మెడికల్ కళాశాలల ప్రవేటికరణను అడ్డుకునేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గం ఇన్‌చార్జ్,మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలియజేశారు. కావలి మండలం, తాళ్ళపాలెం గ్రామంలో బుదవారం కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్స్ జగన్‌మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు వైద్య విద్య, పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించాలని మెడికల్ కళాశాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ మెడికల్ కళాశాలలను ప్రవేటికరిస్తున్నందున మాజీ సీయం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టడం జరగుతుందని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని సంతకాలు పెట్టడం సంతోషంగా వుందన్నారు. సంతకాల సేకరణ పూర్తయిన తరువాత మాజీ సీయం వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా గవర్నర్‌కు అందజేయడం జరగుతుందని తెలిపారు. అనంతరం గ్రామ నాయకులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి మండల వైసిప అధ్యక్షుడు వాయిల తిరుపతి, జడ్పీటీసి సభ్యుడు జంపాని రాఘవులు, మాజీ ఏయంసీ ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వున్నారు.

## కలెక్టర్ కార్యాలయాన్ని పర్యవేక్షించిన కలెక్టర్ హిమాన్షు శుక్ల

- ల్యాండ్ సెక్షన్లు సందర్శించిన కలెక్టర్ - త్వరలోనే కలెక్టరేట్ సుందరంగా తీర్చిదిద్దుతాం
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల





**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 5, ప్రభాతవార్త** బుధవారం జిల్లా కలెక్టర్ శుక్ల కలెక్టర్ కార్యాలయంలో సెక్షన్‌లను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సెక్షన్ల వారీగా వెళ్లి అక్కడ లోటు పాట్లను డిఆర్ఓ, ఏవోకు సూచించారు. కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. అలాగే కార్యాలయం మొత్తం సెక్షన్ల వారీగా ,మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ అదేశాలిచ్చారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ టెర్రస్ పైకి వెళ్లి, పై భాగంలో పర్యవేక్షించారు రాబోయే రోజుల్లో కలెక్టర్ కార్యాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ హిమన్ శుక్ల తెలిపారు. కలెక్టర్‌తో పాటు డీఆర్ఓఎన్ విజయకుమార్, ఏఓ. టీ విజయ్ కుమార్, కేర్ టేకర్ సల్లువుద్దీన్ , కాంట్రాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఘాట్, మూలాపేట శివాలయాలు సందర్శించిన ఎమ్మెల్యే



**కోవూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు గణేష్ ఘాట్ వద్ద కార్తీక పౌర్ణమి రోజు మహాకార్తీక దీపోత్సవంలో పాల్గొన్నారు. నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి కుమార్తె దీపా వెంకట్ తో కలిసి హరిద్వార్ నుంచి వచ్చిన పురోహితులు నిర్వహించిన గంగా హారతిని తిలకించారు. గణేష్ ఘాట్ మహాకార్తీక దీపోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన సినీ నేపథ్య గాయకులు అనంత శ్రీరామ్ ని ఎమ్మల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి పరిచయం చేశారు. నెల్లూరు పట్టణంలోని శ్రీ మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో కార్తీక దీపాన్ని వెలిగించి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం స్వామి వారి ఆలయంలో ప్రసాదాన్ని ఆమె భక్తులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, బిజెపి నాయకులు సురేంద్రరెడ్డి, బయ్యావాసు, టిడిపి నాయకులు కెవిఆర్ విజయ కుమార్ రెడ్డి, అడపాల అనీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 20 అంశాల కార్యక్రమ అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ జిల్లా పర్యటన వాయిదా

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 5, ప్రభాతవార్త**
20 అంశాల కార్యక్రమ అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ జిల్లా పర్యటన వాయిదా వేయబడినదని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబరు 5, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 16124 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయం లో 70.388 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 560 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.539 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# చేనేత సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- చెప్పిందే చేస్తాం.. చేసేదే చెప్తాం





**కోవూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలో చేనేతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ చేనేత కాలనీలో బుధవారం సాయంత్రం ఇటీవల కురిసిన మొంథా తుపాన్ కారణంగా ఇబ్బందులు పడ్డ 214 చేనేత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా వచ్చిన బియ్యం, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలోని విధ్వంసకర విధానాల వలన ఖజానా ఖాళీ అయిందని, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రాన్ని, సంక్షేమం, అభివృద్ధి వైపు పరుగులు తీసేలా చొరవ చూపారన్నారు. ఇటీవల కురిసిన మొంథా తుపాన్‌లో ఒక వైపు తన సొంత శుభకార్యం ఉన్నా కూడా అక్కడికి వెళ్లకుండా ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఇటు అధికారులను, ఇటు మంత్రులు, ఎమ్మెల్యేలను పరుగులు తీయించి ఒక్క ప్రాణనష్టం కూడా జరగకుండా దృష్టి పెట్టారన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని విమర్శలకు గురి చేసినా వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మంచి పనులు చేసే వారికి ప్రజలు ఎల్లవేళలా మద్దతు ఉంటారని గత ఎన్నికల్లో రుజువు చేశారన్నారు. తాము చెప్పిందే చేస్తామని.. చేసేదే చెప్తామని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు తెలిపారు. ఇటీవల కురిసిన తుపాన్‌లో కూటమి నాయకులు సమిష్టిగా కృషి చేసి కోవూరు నియోజకవర్గంలో తనకు మరింత పేరు తెచ్చారని ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని మధ్యవర్తుల ప్రమేయం లేదన్నారు.

### ప్రతి శుక్ర లేదా శనివారాల్లో గ్రీవెన్స్ డే

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రతి మండలంలో శుక్ర లేదా శనివారాల్లో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించి వాటిని సకాలంలో పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రానున్న శనివారం కోవూరు మండలం లేగుంటపాడు గ్రామం నుంచే ఈ గ్రీవెన్స్‌డే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ గ్రామంలో నిర్వహించే గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి మండలం మొత్తం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. డిసెంబర్ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో చేనేతలకు సంబంధించి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించే ప్రక్రియపై ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా మాట్లాడతానన్నారు. మంగళగిరి తర్వాత కోవూరు నియోజకవర్గాన్ని చేనేతల అభివృద్ధికి కేంద్రంగా నిలపడం జరుగుతుందన్నారు. ఇప్పటికే గుమ్మలదిబ్బ , పాటూరుకు సంబంధించిన క్లస్టర్ ఏర్పాటుకు 75 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా చేనేతల అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందన్నారు. అంతకుముందు గ్రామ పొలిమేర నుంచి పూలవర్షం కురిపిస్తూ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, గ్రామ సర్పంచ్ వై. విజయ, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనరసారెడ్డి, అశోక్‌కుమార్, మధుసూదన్‌రావు, సీహెచ్ పెంచలయ్య, పురుషోత్తమ్, చింతలపూడి పెంచలయ్య, ఆదాల శివారెడ్డి, సుబ్బానాయుడు, మల్లికార్జున్‌రెడ్డి, బాల రవి, తాటిపర్తి విజయారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, రమణమ్మ, హరి, చిన్నయ్య,కోవూరు నీటి సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, గాదిరాజు సుధాకర్, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, కూటమి నేతలు సుబ్బారావు, అల్తాఫ్, నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి, వేమారెడ్డి హరికుమార్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్లు బషీర్, బాలకోటమ్మ, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, చేనేత జౌళి శాఖ అధికారులు ప్రసాద్‌రావు, బాల సుబ్రహ్మణ్యం, తదితరులు ఉన్నారు.

# కార్తీక మాస లక్ష దీపోత్సవానికి వేళాయె

- గురువారం ఉదయం గణపతి పూజతో ప్రారంభం కానున్న కార్తీక మాస దీపోత్సవం
- ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసిన కమిటీ సభ్యులు
- రేపు సాయంత్రం చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచనం
- మహా శివునికి విశేష అభిషేకాలు, భస్మహారతి

**నెల్లూరు, నవంబర్ 5, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎంతో భక్తితో ఎదురు చూస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఉదయం గణపతి పూజతో దీపోత్సవ కార్యక్రమం ప్రారంభం కానుండగా కమిటీ సభ్యులు ఇప్పటికే అన్ని వసతులు కల్పించారు. ఏటా కార్తీక మాసం సందర్భంగా నెల్లూరు పార్లమెం టు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల సౌజన్యంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదేళ్లుగా కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం జరుగుతోంది. ఈ ఏడాది ప్రత్యేకంగా తీర్చిదిద్దిన హిమాలయ పర్వతాలు, వాటిపై శివలింగాలు, పర్వత సానువుల్లో నందీశ్వరుడుపై కొలువుదీరిన శివపార్వతుల భారీ విగ్రహం ఆకట్టుకుంటోంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులు కార్తీక మాస లక్ష దీపోత్సవంలో పాల్గొని దీపా లు వెలిగించి శివ కేశవుల ఆశీస్సు లు అందుకోవాలని వేమిరెడ్డి దంపతులు మనసారా ఆహ్వానిస్తున్నారు.

### గురువారం (06-11-2025) కార్యక్రమం వివరాలుః



**ఉదయం :** 9గంటలకు గణపతి పూజ, శ్రీ నాగేశ్వర జ్యోతిర్లింగం, పండరీనాథ్, కలశ స్థాపన, 10 గంటలకు మహాన్యాసపూర్వక శత రుద్రాభిషేకం.
**సాయంత్రం :** 5-6.30గంట వరకు కేరళ బ్యాండ్ వారిచే చెలిన చెందామేళం, సాంస్కృతిక కార్యక్రమాలు. 6.45 గంటలకు శ్రీ సౌభాగ్య భువనేశ్వరి పీఠం విశాఖపట్నం పీఠాధిపతులు పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ రామానంద భారతీ స్వామి వారు, పూజ్య గురువులు శ్రీ చాగం టి కోటేశ్వరరావు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా కార్తీక మాస లక్ష దీపోత్సవం ప్రారంభం. **7.00 గంటలకు** ◆ శ్రీ స్వామి వారికి విశేష ద్రవ్యములతో అభిషేకం. **7.30 గంటలకు** ◆ పూజ్య గురువులు శ్రీ చాగంటి కోటేశ్వరరావుచే ప్రవచనము. **8.45 గంటలకు** మహా శివునికి విశేష భస్మాభిషేకం, విశేష హారతులు.

# స్టోన్ హౌస్ పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

- కార్యాలయంలో అనధికార వ్యక్తుల గుర్తింపు



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 5, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ డిఎస్పి రామకృష్ణుడు ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అనధికారిక వ్యక్తులు, స్టాంపు రైటర్లు హల్చల్ చేస్తున్నడాన్ని ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ తనిఖీలకు సంబంధించి ఎసిబి డిఎస్పి రామకృష్ణుడు మాట్లాడుతూ తమ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తనిఖీల్లో భాగంగా స్టోన్ హౌస్ పేట కార్యాలయంలో సోదరుల నిర్వహించామని తెలిపారు. ఈ సబ్ రిజిస్టర్ కార్యాలయం పై తరచూ ఫిర్యాదు అందుతున్నాయని పేర్కొన్నారు. తమ తనిఖీల్లో కార్యాలయం లోపల సంబంధం లేని వ్యక్తులు తిష్ట వేసి ఉండడాన్ని గుర్తించామని తెలిపారు. కార్యాలయ సబరిస్ట్రారు ప్రస్తుతం సెలవులో ఉన్నారని, సోదాలు గురువారం కూడా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సోదాల్లో కార్యాలయం లోపల ఉన్న అనధికారిక వ్యక్తుల నుండి కొంత నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఎంత నగదు స్వాధీనం చేసుకున్న విషయం ఆయన వెల్లడించలేదు. పూర్తి స్థాయిలో సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు తెలుపుతానని డిఎస్పి తెలిపారు.

**అందరూ పరార్!** ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించడంతో కార్యాలయం లోపల ఉన్న స్టాంపు రైటర్లు, అనధికారిక వ్యక్తులు పరారయ్యే ప్రయత్నం చేశారు. కొందరినీ ఏసీబీ సిబ్బంది నిలువరించి వారి వద్ద నగదు స్వాధీనం చేసుకున్నారు. దాడుల విషయం తెలుసుకున్న కొందరు స్టాంప్ రైటర్లు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ సమీపంలోని తమ షాపులను మూసి వేసుకొని పరారయ్యారు.

## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

శివాలయం పూజలో ఎమ్మెల్యే దంపతులు



**కందుకూరు నవంబరు 5, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గం లోని శివాలయాలు కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం శివనామస్మరణ తో మార్మోగాయి.అనేక మంది మహిళా భక్తులు వేకువఝామునే చేరిప్రత్యేక దీపాలతో పూజలు చేశారు. కందుకూరు లోని శివాలయం, వలేటివారి పాలెం లోని శ్రీరామిలింగేశ్వరస్వామి ఆలయం, అదేవిధంగా పోకూరు, శాఖవరం, కలవళ్లలోని శివాలయాల్లో మహిళలు వేకువఝామునే చేరి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. ఇందులో బాగంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తన సతీమణి సౌజన్యలు గంగా సమేత స్కందపురి సోమేశ్వరాలయంలో వేకువఝామున 4గం॥లకు జరిగిన అభిషేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయ అధికారి రవికుమార్ ఎమ్మెల్యే దంపతుల ను మంగళవాయిద్యా లతో ఘనంగా స్వాగతించారు. గర్భగుడిలోనూ ఆలయ ప్రాంగణం గల శివలింగమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అర్చకులు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు, స్వామి వారి శేష వస్త్రాన్ని అందజేశారు.పట్టణ ఆర్యవైశ్య లు ప్రసాదాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, కొత్త వెంకటేశ్వర్లు,చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్ బాబు, కంకణాల వెంకటేశ్వర్లు, ఒరుగంటి శివశంకర్, మురారిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా మహాకార్తీక దీపోత్సవం



**నెల్లూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** అత్యంత వైభవంగా మహాకార్తీక దీపోత్సవం, మహిళలతో శోభాయాత్ర.. తెప్పలతో శివాకృతి కార్యక్రమం.. హరిద్వార్ నుంచి వచ్చిన పురోహితులతో గంగా హారతి కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని గణేష్ ఘాట్ వద్ద కార్తీక పౌర్ణమి రోజు మహాకార్తీక దీపోత్సవం లో పాల్గొన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, సింహపురి కార్తీకదీపోత్సవ సమితి సభ్యులు.

## భక్తి శ్రద్ధలతో కార్గీక పౌర్ణమి వేడుకలు



**రాపూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాపూరులో మండలంలోని పలు శైవక్షేత్రాలు శివనామస్మరణలతో మారుమోగిపోయాయి. ఇందులో బాగంగా పెంచలకోనలోని కణ్వలేరు, రాపూరుకు సమీపంలోని కొండేరు నదుల వద్దకు మహిళలు తెల్లవారుజామునుండే పెద్ద ఎత్తున చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించి, ఆరటిదొప్పలలో దీపాలను వెలిగించి ఏటి పూజలు నిర్వహించి దీపాలను నీటిలో వదిలారు. అనంతరం శివాలయాలకు చేరుకొని రంగు,రంగుల ముగ్గులతో పిండి దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

## పెంచలస్వామి నిత్య అన్నదానానికి రూ. 1,00,116 విరాళం



**రాపూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీన్నృ సింహ స్వామి వారి నిత్య అన్నదా నానికిరూ .1,00,116 విరాళాన్ని భక్తులు అందజేశారు. నెల్లూరు జిల్లా, పొదలకూరు పట్టణానికి చెందిన కె.శ్రీనివాసుల రెడ్డి వారి ధర్మపత్ని సుప్రజలు బుదవారం కోనకు చేరుకొని శ్రీ పెనుశిల లక్ష్మీన్నృ సింహ స్వామికి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి, శ్రీ అంజనేయ స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి అన్నప్రసాదానికి రూ. 1,00,116 విరాళాన్ని దేవస్థాన సిబ్బందికి అందించినట్లు ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి తెలిపారు. స్వామి వారి అన్న ప్రసాదానికి విరాళం అందించిన దాతలకు స్వామి వారి దర్శనంతో పాటు శేష వస్త్రములు, స్వామి వారి ప్రసాదాలను ఆందజేశారు.

## పంట కాలువలు పూడిక తీయాలి



**కోవూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఇటీవల కురిసిన తుపాను కారణంగా పంట కాలువలు పూర్తిగా నిండిపోయి ఉన్నాయని, ఉపాధి హామీ పనుల ద్వారా ఆ పంట కాలువలు పూడిక తీయాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు బుధవారం ఎంపీడీవో శ్రీహరిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గండవరపు శేషయ్య మాట్లాడుతూ ఇప్పటికే రైతులు నారుమడులు సిద్ధం చేసుకున్నారని, మరో 10 రోజుల్లో దుక్కి దున్నేందుకు సిద్ధమవుతారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పంటకాలువల పూడికతీత పనులను ప్రారంభించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మల్లికార్జున్‌రెడ్డి, పెద్దబ్బాయి. విజయకుమార్, శ్రీధర్‌రెడ్డి, సురేష్, సుబ్బారావు, గోవర్ధన్, హరి, చాన్‌బాషా, తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో 21వ రోజు స్వాములకు భిక్ష



**రాపూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహా విష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో మండల కాల అన్నదాన కార్యక్రమంలో బాగంగా 21వ రోజైన బుధ వారం భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి, గోవింద స్వామి, శివ స్వామి మాలాధరణ చేసిన స్వాములకు, మద్యాహ్న బిక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఉదయం గణపతి హోమం, అయ్యప్ప స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. కార్తీక మాసంలో ప్రతి రోజు ఆలయంలో గణపతి హోమం, సాయంత్రం అకాశధీపం ప్రజ్వలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మహావిష్ణువు స్వామి వారి ధ్వజస్థంభం వద్ద అకాశ దీపం పెట్టారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ బిక్ష కార్యక్రమానికి ఉభయదాతలుగా పంగిలి గ్రామానికి చెందిన అంబటి రత్నయ్య, ఆధిలక్ష్మీ, అంబటి సురేష్ శ్రావణీ దంపతులు,అంబటి స్వరూపాలు వ్యవహరించారు. పలువురు అయ్యప్ప,గోవింద, శివ స్వాములు, భక్తులు తదితరులున్నారు.

## అధికారంతో విర్రవీగితే తిరిగి మూల్యం చెల్లించుకోక తప్పదు



**వెంకటాచలం,నవంబరు05ప్రభాతవార్త :** అధికారం వుందని విర్రవీగి అక్రమ కేసులు బనాయించిన అధికా రులు తిరిగి మూల్యం చెల్లించుకోక తప్పదని మాజీ మంత్రి కాకాణీ గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. మండల పరిధిలోని పుంజులూరుపాడు గ్రామంలో మెడికల్ కళాశాలల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాకాణీ మాట్లాడుతూ రాష్ట్ర ంలో కూటమి ప్రభు త్వం అధి కారంలోకి వచ్చిన నాటి నుండి వైసిపి కార్యకర్తలు, నాయకులపై కక్ష సాధింపుకు పాల్పడటం దారు ణమ న్నారు. పోలీసు అధికారులు నిత్యం ప్రజల క్షేమం కోరకుండా అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెడుత్తున్నారన్నారు. మెడికల్ కళాశాలల ప్రవేటీకరణ పై జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్న ర్‌ను కలిసి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వ ంలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిం దని, ఎస్సీ,ఎస్టీలపై దాడులు ఎక్కువైనాయన్నారు. అధికారం వున్నా లేకున్నా ఎప్పుడూ ప్రజల పక్షాన నిల బడ పోరాటం చేస్తామన్నారు. మండల వైఎస్సార్‌సిపి కన్వీనర్ కోనిదన మోహన్ నాయు డు బాస్కర నాయుడు ఆధ్వర్యంలో కాకాణీ గోవర్ధన్ రెడ్డికి పుల్లూరుపాడులో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు మండల వెంకట శేషయ్య, ఉప ఎంపీపీ కనుపూరు కోదండ రామి రెడ్డి, అరుగుంట ప్రభాకర్ రెడ్డి, మండలంలోని వైయస్సార్‌సిపి సర్పం చులు, యంపీటీసిలు తదిత రులున్నారు.

## ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తు ఊరుకోం



**మనుబోలు నవంబర్ 5 ప్రభాతవార్త :** పేద ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తు ఊరుకోమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితా అన్నారు. మనుబోలు మండల పిడూరు గ్రామ మాజీ సర్పంచ్ మన్నెమాల సాయి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో బుధవారం నాడు ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలకు పేర్లు మార్చి వారి ప్రభుత్వాన్ని కొనసాగించమే కాకుండా వారు చేస్తున్న అన్యాయాలను ప్రశ్నించే వారిపై అక్రమకేసులు పెట్టి హింసిస్తున్నారని అన్నారుప. తుపాన్ బాధితులను గుర్తించి వారిని న్యాయం చేయడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆస్తులను పెంచుకుంటు పోతే కూటమి ప్రభుత్వం వాటిని ప్రవేటు పరం చేయడమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తుందని విమర్శించారు. భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ప్రజలు ఎంతా గమనిస్తున్నారని అన్నారు. ప్రైవేటికరణకు వ్యతిరేకంగా చేస్తున్న కోటి సంతకాల కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని అన్నారు. పేద ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తు ఉరుకోమని వారికి అండగా మాగళం విప్పి ప్రజలకు న్యాయం చేయడమే తమకు తమ పార్టీకి లక్ష్యమని దాని కోసం న్యాయం పోరాటం చేస్తామన్నారు. త్వరలో గవర్నర్‌ని కలిసి వైద్య కళాశాల ప్రవేటి కరణపై వినతి పత్రాన్ని అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి వజ్రమ్మ, మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, దాసరి బాస్కర్‌గౌడ్, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి తిక్కవరపుం వెంకటరమణరెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, కిషోర్‌నాయుడు, తులసీరామ్‌యాదవ్, గుంజి రమేష్, దయాకర్ శివరామకృష్ణా, తుపాకుల గిరి ,నరేంద్ర, పలువురు నాయకులు ప్రజలు పాల్గోన్నారు.

## శోబాయనామనంగా శైవక్షేత్రాలు



**చేజర్ల నవంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని కార్తిక మాసంలో కార్తిక పౌర్ణమి వేడుకలలోపాల్గొని కార్తిక పౌర్ణమి దీపోత్సవం బుదవారం నిర్వహించారు. ఇందులో బాగంగా ప్రముఖ శైవక్షేత్రమైన కోటి తీర్థం గ్రామంలోని శివాలయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దీపాలు వెలిగించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే చేజర్ల శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. మిగిలిన శైక్షేత్రాలలో కార్తీకపౌర్ణమిలో పాల్గొని దీపోత్సవం నిర్వహించి ప్రత్యేక పూజాకా ర్యక్రమాలలో పాల్గోన్నారు.

## రైతులకు యూరియా పంపిణి



**మనుబోలు నవంబర్ 5 ప్రభాతవార్త:** యూరియా పుష్కలంగా ఉందని రైతులు ఎటువంటి అపోహాలకు గురి కావద్దని పిఎసిఎస్ చైర్మన్ మనుబోలు టిడిపి మండల అద్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య అన్నారు. స్దానిక పిఎస్ఎల్‌లో బుధవారం సర్వేపల్లి శాసనసభ్యులు చంద్ర మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు యూరియా అందజేశారు. యూరియా అందరికి అందుతుందని ఎటువంటి అపోహలను నమ్మవద్దని అన్నారు. ఎకరానికి మూడు యూరియా కట్టలను అందజేస్తామన్నారు. అకార్యక్రమంలో టిడిపి నాయకులు ఉడతా విజయ్‌కుమార్, సాని వెంకటరమణయ్య, ఏవో వెంకట రమణయ్య, శివ తదితరులు పాల్గోన్నారు.

## గుప్తనిదుల నిందితులును శిక్షించాలి



**వలేటివారిపాలెం నవంబరు 5, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం శ్రీ జనార్ధనస్వామి ఆలయంలో గుప్తనిధులకు పాల్పడిన దోషులును వెంటనే అదుపులోకి తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. పురాతన ప్రాశస్త్యంగల ఈ ఆలయ సంపద శిధిలావస్థకు చేరుకున్నా పట్టించుకున్న నాధుడు లేకపో వడం విచారకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సుమారు 50అడుగుల ఏకరా తిస్థంబంను సైతం పాడయిపోవడం దారుణమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపద్యంలో ఇటీవల గుప్తనిధుల కోసం తవ్వకాలు తవ్వినా అధికారులు చూచీచూడనట్లు వ్యవహరించడం శోచనీయమని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా దేవాదాయ, పోలీస్ శాఖలు తగిన చర్యలుతీసుకోవాలని పలువురు భక్తులు సూచిస్తున్నారు.

## నాగుల బావి సెంటర్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**ఉదయగిరి, నవంబర్ 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని నాగుల బావి సెంటర్లో బుధవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డు తూ ఒక గొప్ప ఆశయంతో మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మన రాష్ట్రానికి తీసుకువచ్చిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేయడానికి వ్యతి రేకంగా ఉదయగిరిలో ఈ కార్యక్రమం జరిగింది. వైసీపీ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మేకపాటి అభినవరెడ్డి ఆదేశాలతో దస్తగిరి అహ్మద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. స్వతంత్రం వచ్చినప్పటి నుండి మన రాష్ట్రంలో 12 మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలో ఉంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 17 మెడికల్ కాలేజీలను శాంక్షన్ చేపించడం జరిగింది. ఇది ఒక చరిత్ర ఈ ప్రభుత్వ రంగంలో వచ్చినటువంటి మెడికల్ కాలేజీలను అంటే ప్రైవేటు రంగంలో కొంత మంది బడా పారిశ్రామికవేత్తలకు ఇవ్వాలనుకోవడం చాలా దుర్మార్గమైన విషయమని దీన్ని అందరూ ముక్తకంఠంతో ఖండించాలని ఈ సందర్భంగా కోరారు. ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మేకపాటి అభినవ్‌రెడ్డి ఆదేశాలతో ఉదయగిరిలోని వాడవాడలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగులబాయి సెంటర్ యూత్ షర్టు షేక్ యూనివర్స్ షేక్ ఫైజి, షేక్ షారుక్, ఇన్‌చార్జి షేక్ రిశాల్, షేక్ ఆబిద్ అద్వకేట్, షరీఫ్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షంషీర్, కలాం ఇర్షాద్, జాఫర్ అహ్మద్, వెంకటేశ్వర్లు, కన్నె మరకల పెంచ లయ్య, గోగుల రామయ్య, ఎంఏ సలీం తదితరులు పాల్గొని విజయంతో చేయడం జరిగింది.

## రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ సమావేశంలో బత్తల క్రిష్ణయ్య



**చేజర్ల నవంబర్ 5 ప్రభాతవార్త:** విజయవాడలోని బిసి భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ సమావేశం బుదవారం ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు పాలక వర్గం మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిదిగా రాష్ట్ర బిసి సంక్షేమ శాఖా మంత్రి సబితా ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి సంక్షేమానికి కటుబడి వుందని సూపర్ సిక్స్ పథకాలలో ఎక్కువ శాతం బిసిలు లబ్దిపొందుతున్నారని రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ బత్తల క్రిష్ణయ్య తెలిపారు.ఈ సమావేశంలో పాలక వర్గం డైరక్టర్లు, చైర్మన్లు, తదితరులు పాల్గోన్నారు.

## రామిశెట్టి తిరుపతయ్య మునిమనువడి తొలి పుట్టి నరోజు వేడుకలు



**సీతారామపురం నవంబర్ 5 ప్రభాతవార్త :** సీతారామపురం మాజీ మండల ఉపాధ్యాక్షులు రామిశెట్టి తిరుపతయ్య మునిమనువడి తొలి పుట్టి నరోజు వేడుకలను బుధవారం పామూరులోని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గుర వారెడ్డి,సీతారామపురం బిట్ 1 ఎంపిటిసి పిసి అల్లూరు రాజులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. పుట్టి నరోజు వేడుకకు హాజరైన స్దానికులను అప్యాయంగా పలకరించార ఈకార్యక్రమంలో సీనియర్‌నాయకులు శ్రీదర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తిరపతయ్య,కొండయ్య,నాయకులు రేణాటి సుధాకర్‌నాయుడు,ఉమామహేశ్వర్‌రావు తదితరులు పాల్గోన్నారు.

## టాలెంట్‌టెస్ట్‌లో శాంతినకేతన్ విద్యార్థుల ప్రపతిభ



**అనంతసాగరం,నవంబరు5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనంతసాగరం లోని టిజెయన్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో బుధవారం విద్యార్థు లకు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈసందర్భంగా శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియంస్కూలు విద్యార్థులు వి.లౌక్య (10వ తరగతి), కె.జోషిక(9వతరగతి), జి.తేజసి ్వని(8వ తరగతి) విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ బహుమతులను గెలుపొందారు. ఈ సందర్భంగా కంస్పాండెంట్ గోలి ప్రభాకర్, డైరెక్టర్ పాపిశెట్టి నర్శింహులు మాట్లాడుతూ నవంబర్ 23న జిల్లాస్థాయి పోటీలకు ఈ విద్యార్థులు ఎంపికయ్యారన్నారు.గెలుపొందిన విద్యార్థులను వారు అభినందించారు.

## ప్రతిభ కనపరిచిన ఒలింపియాడ్ విద్యార్డులు అభినందించిన సీఐ



**కావలి నవంబర్ 05, ప్రభాతవార్త:** బోధనతోపాటు వ్యాసరచనలాంటి బోధనేతర అంశాలలో సైతం ఒలం పియాడ్ స్కూలు విద్యార్దులు ఉత్తమ పలితాలు సాదించడం హర్షించదగ్గ పరిణామమని 1వ పట్టణ సీఐ పిరోజ్ అన్నారు. ఇందుకు కృషిచేసిన నలంద ఒలం పియాడ్ స్కూలు యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ నిర్వహించిన పట్టణ స్థాయి వ్యాసరచన పోటీలలో కావలి గొళ్ళమూడి వారి వీధిలో ఉన్న నలంద ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. మంచి పలితాలు సాధించారు.పదవ తరగతి విద్యార్థులు తెలుగు మాధ్యమంలో ఏ. సాయి పార్థివ్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా, బి.వి.ఎస్.మోక్ష, జె.భారతి ద్వితీయ మరియు తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.ఆంగ్ల మాధ్యమంలో బి.తేజశ్విని పట్టణ స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, వి.జిల్వ మరియు బి.నందిని ద్వితీయ మరియు తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ ఫిరోజ్ బుదవారం సదరు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను చదువులతోపాటు వ్యాసరచనలాంటి బోధనేతర కార్యక్రమాలలో సైతం ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని ప్రశంసించారు. తెలుగు,ఆంగ్ల మాధ్యమం రెండింటిలోనూ ఈ స్కూల్ విద్యార్థులు పట్టణ స్థాయిలో బహుమతులు గెలవడం అనేది మామూలు విషయం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.కష్టపడిన విద్యార్థులను అభినందించారు.పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ రెండు మాధ్యమాలలో పిల్లలు పట్టణ స్థాయిలో విజయం సాధించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.ఈ విద్యార్థులు ఇలాగే కష్టపడి ఇష్టంతో చదివి పబ్లిక్ పరీక్షలలో కూడా స్టేట్ ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు చక్రముల మోటారు వాహనములు ధరఖాస్తుల ఆహ్వానం

**– విబిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి అత్తర్ మహమ్మద్ అయూబ్**



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 5, ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సహాయక సంస్థ ద్వారా శారీరక వైకల్యం గల విభిన్న ప్రతిభావంతులకు స్వతంత్రత, చలన శీలత, సామాజిక భాగసౌమ్యన్ని ప్రోత్సహి ంచడా నికి మూడు చక్రముల మోటారు వాహా నంలు ఉచితంగా మంజూరు చేయుటకు ధరఖా స్తులను ఆహ్వానించడమైనదని విబిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి అత్తర్ మహమ్మద్ అయూబ్ ఇప్పుడు ప్రకటనలో తెలిపారు. ఒకటి లేదా రెండు క్రింది భాగాలు (లోయర్ లింబ్స్) ప్రభావితమై 70 శాతం లేదా అంతకంటే ఎక్కువ శారీరక వైకల్యము, కలిగి వుండి 25.11.2025 తేదీ నాటికి 18 సంవత్సరాలు పైబడి 45 యేళ్ళ లోపు వయస్సు కలిగి వుండి కుటుంబ వార్షిక ఆదాయము రూ.3,00000 లోపు కలిగి ఉంది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు అయి ఉండవలెనని, ఇంకనూ అనుకూల వాహనం నడపడానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలి మరియు ప్రభుత్వము లేదా ప్రైవేట్ సంస్థల ద్వారా ఇంతకముందు ఏ మూడు చక్రాల మోటారు వాహనాన్ని పొంది ఉండకూడదు లేదా తమ పేరు పై వాహనము ఉండకూడదని, సహాయ ఉపకరణములతో నడవని వారు ఈ వాహనము పొందుటకు అర్హులు కారు మరియు కనీస విద్యార్హత 10వ తరగతి ఉత్తీర్ణత కలిగిన వారు ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపిడిఏఎస్‌సిఏసి.జిఓవి.ఇన్ నందు నవంబర్ 25, 2025తేదీ లోగా ధరఖాస్తు చేసుకొని ఆ ప్రతిని వనంతోపు లోని విబిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయము నందు సమర్పించాలని మరిన్ని వివరముల కొరకు కార్యాలయ ఫోన్ నెం. 08612329581కు కార్యాలయ పని వేళలలో, పని దినములలో మాత్రమే సంప్రదించగలరని సంస్థ జిల్లా మేనేజర్ అత్తర్ మహమ్మద్ అయూబ్ ప్రకటనలో తెలియజేసారు.

## మహిళ అనుమానాస్పద మృతి

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 5, ప్రభాతవార్త:** వెల్లిపోయిన స్థితిలో ఉన్న ఒక మహిళ మృతదేహాన్ని ఇస్కాన్ సిటీ లే ఔట్ చివర మైదాన ప్రాంతంలో బుధవారం స్థానికులు గుర్తించి దర్గా మిట్ట పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న దర్గామిట్ట పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతురాలికి సుమారు 30 నుండి 35 ఏళ్ళ మధ్య వయసు ఉంటుంది. చనిపోయి చాలా రోజులు అయి ఉండడంతో మృతదేహం కుళ్ళిపోయి దుర్గంధం వెదజల్లుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మండల ఛాంపియన్ ఫార్మర్స్‌కు శిక్షణా కార్యక్రమం



**పొదలకూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పొదలకూరు, చేజర్ల, కలువాయి, రాపూరు, మనుబోలు మండాలలోని 120 మంది చాంపియన్ ఫార్మర్స్‌కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొదలకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శివ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆధునిక పద్దతులు అవలంబించి, అధికంగా దిగుబడులు సాధించ డానికి వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ, ఉద్యాన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సలహాలు పాటించాలని వారి సూచనలు తీసుకోవాలని ముఖ్య అతిధిగా వచ్చిన ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ మురళి తెలిపారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చాంపియన్ ఫార్మర్స్‌కు శిక్షణ ఇచ్చి వారు ఆధునిక పద్ధతులు, నూతన విధానాలు అవలంభించి తద్వారా వాటి యొక్క ఉపయోగాలు వారి గ్రామాలలోని మిగతా రైతులందరూ తెలుసుకొని పాటించి లబ్ది పొందుతారని ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యమని ఏడిఏ శివ నాయక్ తెలిపారు. రైతుల సందేహాలకు శాస్త్రవేత్తలు, సంబంధిత అధికారులు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలలోని వ్యవసాయాధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, ఐదు మండలాలలోని చాంపియన్ ఫార్మర్స్ పాల్గొన్నారు.

## ప్రాణాలు పోతేగాని పట్టించుకోరా శీర్షికకు స్పందన

**వార్తకు స్పందన**



**మనుబోలు నవంబర్ 5 ప్రభాతవార్త :** హైవే దుస్తితిని ప్రాణాలు పోతేగాని పట్టించుకోరా అనే శీర్ధికపై బుదవారం ప్రచురితమైన వార్తకు తక్షణమే విశేష స్పందన వచ్చింది. ఈకథనంపై సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జాతీయ రహదారిశాఖ ఉన్నత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్పందించిన రోడ్డు నిర్వహణ అధికారులు మనుబోలు ప్రాంతంలో జాతీయ రహదారి పక్కన ఏర్పడిన గుండలను పూడ్చే కార్యక్రమం చేపట్టారు. శాసనసబ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదేశాలతో ఎంపిడిఒ జలజాక్షి, మనుబోలు ఎస్ఐ శివరాకేష్, మనుబోలు గ్రామ పంచాయితీ కార్యదర్శి గరుడయ్య, సమస్యలు ఉన్న ప్రాంతనికి వచ్చి రోడ్డు నిర్వహణ అధికారులతో చర్చించారు. త్వరలో జాతీయ రహదారి స్దలం ఉన్నంత వరకు ఆక్రమణలు తొలగించి బైపాస్‌రోడ్డు కూడలి నుండి చెర్లోపల్లి గ్రామానికి వెళ్ళే మార్గం వరకు సర్వీసు రోడ్డు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. రోడ్డు స్దలం ఆక్రమించుకున్న దుకాణాదారులు ఆక్రమణదారులు స్వచ్ఛందగా తొలగించుకునేందుకు కొంత సమయం కావాలని అధికారుల వద్ద అనుమతి అడిగారు. సమస్య స్పందించి తక్షణమే పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేసిన శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమస్యను మీడియా ద్వారా తెలియజేసిన మీడియా ప్రతినిధులకు స్దానిక ప్రజలు వాహనదారులు ధన్యవాదాలు తెలిపారు.

## భైరవ కోనలో కార్తిక పౌర్ణమి శోభ



**సీతారామపురం నవంబర్ 5 ప్రభాతవార్త :** సీతారామపురం మండలానికి సమీపాన వున్న ప్రసిద్ద పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో సాధువులు, అఘోరాలు బుధవారం ప్రత్యేక పూజలు, రుద్రాబిషేకాలు జరిగాయి.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రచ్ఛోరణలతో అఘోరా స్వాములకు ఘన స్వాగతం పలికారు. అఘోరా స్వాములు జలపాతం ,భైరవేశ్వరస్వామి దేవాలయ ప్రాంతాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి రుద్రాబిషేకం చేశారు.సుదూర ప్రాంతాల నుండి పవిత్రక్షేత్రమైన భైర కోనకు అధిక సంఖ్యలో భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.అఘోరా స్వాములు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి భక్తులు తరించారు.భైరవేశ్వర ఆలయ సమీపం అంతా శివనామ స్మరణతో మారుమ్రోగింది.ఈకార్యక్రమంలో భైరవ కూన ఆలయ కమిటి సభ్యులు ,స్దానిక నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గోన్నారు.

## అలరించిన ఏకపాత్రాభినయాలు

**కావలి, నవంబర్ 05,ప్రభాతవార్త:** డాక్టర్.డీఆర్ విశ్వోదయ బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. డాక్టర్ రామ్ సెంటర్ ఆధ్వర్యంలో జవహర్ భారతి యం.యం హాలు నందు పద్మ విభూషణ్ రతన్ టాటా ప్రాంగణము నందు వక్తృత్వ పోటీలు,ఏకపాత్రాభినయాలు,గ్రూపు డ్యాన్స్‌లు పలువురిని ఆకర్షించాయి. అలరించాయి.వక్తృత్వ పోటీలలో విద్యార్థులు వివిధ పాఠశాలల నుండి పాల్గొని తమ ప్రతిభ చాటారు. ఏకపాత్రాభినయాలలో పౌరాణిక, జానపద, సాంఘిక పాత్రలలో నటించిన విద్యార్థులు తమ అభినయంతో, హావభావాలతో అలరించారు. ఈ పోటీలు విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, ఆర్గనైజర్ జ్యోతిశ్రీ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్. మాల్యాద్రి, డాక్టర్ పీ. ప్రసాద్ రెడ్డి, బ్రహ్మయ్యలు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా జె.కృష్ణ ప్రసాద్ బాబు, అభిమన్యు ,కొండలరావు, కరుణశ్రీ, నల్లూరు రామకృష్ణ, నల్లూరు ప్రశాంతి, శిరీష, అమరావతి వ్యవహరించారు.

## రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడ ఉత్సవాలకు బయల్దేరిన రెవెన్యూ సిబ్బంది



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అమరావతి ఆధ్వర్యంలో జరుగుచున్న ఏడవ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలు అనంతపురం జిల్లాలో ఈ నెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరుగుతున్న సందర్భంగా నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో నుండి రెండు బస్సులు అనంతపురంకు బుధవారం రాత్రి బయలుదేరాయి. జిల్లాలోని రెవెన్యూ యంత్రాంగం మొత్తం సుమారు 90 మంది రెవెన్యూ క్రీడలో పాల్గొనడానికి నెల్లూరు జిల్లా నుండి బయలుదేరారని ఏపీ ఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి పెంచల్ రెడ్డి తెలిపారు. అనంతరం పెంచల్ రెడ్డి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొత్తం పాల్గొన్నారు.

## దీపాలు వెలిగించేదెలా..?



**నెల్లూరు, నవంబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని నెల్లూరు రంగనాయకుల స్వామి ఆలయం వద్ద పెన్నానది ఘాట్‌లో భక్తులు దీపాలు వెలిగించుకునేందుకు ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. అప్పటి దొప్పలు, కార్తీక దీపాలు వెలిగించి ఆలయం వద్ద పెన్నా నదిలో వదులుతారు. నిన్నటి వరకు నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ రోజు ఉదయం ఇరిగేషన్ అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో నీటిమట్టం తగ్గింది. దీంతో ఆలయం వద్ద నిర్మించిన ఘాట్ కిందకు నీళ్లు వెళ్లిపోయాయి. భక్తులు కార్తీక దీపాలు వెలిగించేందుకు ఇబ్బందితో పాటు ప్రమాదకరంగా మారింది. నీళ్లు కిందకు వెళ్లిపోవడంతో దీపాలు వెలిగిస్తూ మహిళలు కాలు జారి పెన్నానదిలో పడిపోయే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి పెన్నానది గేట్లు మూసివేసి నీటిని నిల్వ చేయాలని భక్తులు కోరుతున్నారు.

## వెంకటకృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన కాకాణి

**- రైతుల యూరియా కొరతపై స్పందన**



**తోటపల్లిగూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** మండలంలోని వెంకన్నపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త పోసిన వెంకటకృష్ణయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఇటీవలవెంక టకృష్ణ య్య తల్లి సుబ్బమ్మ మరణించగా, ఆమె చిత్రపటానికి మాజీ మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు మాజీ మంత్రి దృష్టికి యూరియా కొరత సమస్యను తీసుకువచ్చారు. ఎకరాకు మూడు బస్తాలు సరిపోవని, అవి కూబా ఒకే సారి అందడం లేదని వాపోయారు. రైతుల సమస్యలపై కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పందిస్తూ ప్రభుత్వం రైతుల పక్షాన ఎల్లప్పుడూ నిలుస్తుందని, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్, నాయకులు మన్నెం సుబ్రహ్మణ్యం, మన్నెం చిరంజీవి గౌడ్, స్థానిక సర్పంచ్ చింతా సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.జి.ఎఫ్ అండర్ 19కు జవహర్ భారతి విద్యార్థులు

కావలి పట్టణానికి చెందిన పి.హెచ్.ఆర్ జవహర్ భారతి జూనియర్ కళాశాల విద్యార్థులు కె.బాలాజీ, కె. మణికంఠలు ఎస్.జి.ఎఫ్ అండర్ 19 నేషనల్ వాలీబాల్‌కు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శామ్యూల్ రాజ్ తెలియజేశారు. ఎంపిక అయిన విద్యార్థులు ఈ నెల 10వ తేదిన మధ్యప్రదేశ్‌లో జరిగే పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన విద్యార్థులను విశ్వోదయ రెక్టార్ దోడ్ల వినయ్ కుమార్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి. వంశీ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎం. శ్యామూల్ రాజ్ మరియు ఫిజికల్ డైరెక్టర్ వి. బ్రహ్మయ్యలు అభినందించారు.

## క్రాకుటూరు చెరువుకు గండి అప్రమత్తమైన రైతులు



**కలిగిరి, నవంబర్05, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలోని క్రాకుటూరు చెరువుకు బుదవారం గండిపడింది. రైతులు తెలిపిన వివరాల మేరకు క్రాకుటూరు చెరువు ఈమధ్య వచ్చిన తుపానుకు చెరువు నిండి అలుగు పారుతుంది. అయితే చెరువు పూర్తిగా నిండడం తో కట్టదెబ్బతిన్న చోట చెరువుకు గండిపడిందని రైతులు తెలిపారు. వెంటనే సంభందిత అధికారులకు తెలియ పరచి బస్తాలకు ఇసుకనింపి గడ్డిని పూడ్చి వేయడం జరిగిం దన్నారు. గండిపడినందున చెరువులోని నీరు కొంతబాగం వృదాగా పోయిందని రైతులు తెలిపారు.

## భారీస్థాయిలో అన్నదానం



**కోవూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆశ్రమ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు వెయ్యి మందికి పైగా ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాద వితరణ స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉభయకర్తలు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఎస్‌సి బాలుర హాస్టల్ విద్యార్థులకు యెగా,ధ్యానంపై శిక్షణ





**బుచ్చి నవంబర్ 5 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ ఎస్‌సి బాలు హాస్టల్‌లో విద్యార్థులకు యోగా ధ్యానంపై శిక్షణ ఇస్తున్నారు. జిల్లా షెడ్యూల్ కులములు, సంక్షేమ మరియు సాధికారత అధికారిణి కె.శోభారాణి, ఆత్మకూరు సాంఘిక సంక్షేమాధికారి కె.బ్రహ్మానందచారి సూచనలతో విద్యార్థులకు యోగా,ధ్యాన్యంపైన శిక్షకులు శిక్షణ ఇస్తున్న సంక్షేమాధికారి నాగరాజు తెలిపారు. విద్యార్థులకు యోగా,ధ్యానం చేయించడం వల్ల వారి ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఆత్మస్థైర్యంతో అనుకున్న లక్ష్యాలు సాధిస్తారని తెలిపారు. అలాగే విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాస్‌ల ద్వారా కూడా విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు.

## సాంకేతిక పద్ధతులో వినూత్నంగా సాగు చేసి రైతులను గుర్తించాలి



**బుచ్చి నవంబర్ 5 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని వవ్వేరు కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు నందు వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని బుచ్చిరెడ్డిపాళెం యరియు సంగం మండలాలకు సంబందించిన చాంఫియన్ రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు జి. అనిత విచ్చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి పంచాయితీ నుండి నూతన సాంకేతిక పద్ధతులలో విన్నూత్నంగా సాగు చేసి అందరికి అదర్శంగా ఉన్న రైతును ప్రతి పంచాయితీ నుండి ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరంతా పరిసరాల్లో ఉన్న రైతులకు సాగు ఖర్చు తగ్గించి దిగుబడి పెంచేలా అవగాహన కల్పించాలన్నారు. రానున్న సీజన్‌లో వరిలో వేసుకోవాల్సిన రకాలు తదితరాంశలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన చేసుకోవాలని నెల్లూరు శాస్త్రవేత్త పరమశివ తెలియజేశారు. వరిసాగుకు బదులు ప్రతాయమ్నాయ పంటలు అయినా ఆయిల్ పామ్ సాగు చేపడితే నూరు శాతం సబ్సిడీపై మొక్కలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఉద్యానశాఖ అధికారి కార్తీక్ తెలిపారు. రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులు రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయంలో వస్తున్న నూతన మార్పులను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పరమశివ ,బుచ్చిరెడ్డిపాళెం మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీహరి, సంగం మండల వ్యవసాయా అధికారి వి.శశిదర్ రైతులు , తెలుగుదేశం రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,సంగం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈడీటీ సమీక్ష



**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 5, ప్రభాతవార్త :** ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో జరిగేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈడీటీ ఎస్‌కే జమీర్ భాష సూచించారు. ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీల ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు వివిధ పార్టీల ప్రతినిధులు తెలియజేసిన అంశాలను సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జనాభా ప్రాతిపదికన ఏర్పాటు కాబోయే నూతన పోలింగ్ బూత్‌లు , నూతన ఓటరు జాబితాలపై కూడా పొరపాట్లు ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్‌ఓలు, నిర్మలానంద బాబా, చెన్నుడు, నెల్లూరు రూరల్ ఈడీటీ వరాలు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన కాటేపల్లి శివాలయం



**తోటపల్లిగూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా తోటపల్లిగూడూరు మండలంలో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది. వేకువ జామున నుంచే భక్తులు పవిత్ర సముద్రస్నానాలు ఆచరించి, శివపార్వతులను భక్తిశ్రద్ధలతో పూజించారు. ప్రత్యేకంగా మండపం పంచాయతీ కాటేపల్లి శ్రీ కామాక్షి దేవి సమేత చంద్రశేఖర స్వామి ఆలయంలో భక్తుల సందోహం కనిపించింది. వేలాది మంది భక్తులు స్వామి దర్శనార్థం తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. ఆలయ ప్రాంగణంలో రావిచెట్టు, తులసి చెట్టు కింద భక్తులు దీపాలు వెలిగించి, శివనామస్మరణతో వాతావరణం మార్మోగిపోయింది. ఈ సందర్భంగా కృష్ణపట్నం మెరైన్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఐజీ ఆదేశాల మేరకు స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి భక్తుల భద్రత కోసం కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాం అని తెలిపారు. భక్తులు నిర్దేశించిన ప్రదేశాల్లోనే స్నానాలు చేయాలని, మైక్ ద్వారా విస్తృతంగా సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. కార్తీక పౌర్ణమి పర్వదినం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల నడుమ ముగిసింది. ఈ కార్యక్రమంలో మెరైన్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డితో పాటు తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేతలకు ఉచితంగా రేషన్ పంపిణీ



**వింజమూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో చేనేత కుటుంబాలకు ఉచితంగా రేషన్ సరుకులను రెవెన్యూ అధికారులు పంపిణీ చేశారు. రాష్ట్రంలో మొంథా తుఫాన్ వల్ల కురిసిన వర్షాలకు ఉపాధి కోల్పోయిన చేనేత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రజా పంపిణీ ద్వారా బియ్యం, చక్కెర, పామాయిల్, ఉల్లిగడ్డలు, ఎర్రగడ్డలను అందజేసిందని తహసీల్దార్ ఎస్‌కే హమీద్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని 271 చేనేత కుటుంబాలకు 50 కేజీల బియ్యం, ఒక కేజీ చక్కెర, ఒక లీటరు పామాయిల్, తెల్లగడ్డలు కేజీ, ఎర్రగడ్డలు కేజీ వంతున సచివాలయాల పరిధిలో వీఆర్వోల ఆధ్వర్యంలో అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**వింజమూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన జనసేన సభ్యత్వం కలిగిన గంగపట్ల కొండయ్య ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకొని జనసేన పార్టీ ఉదయగిరి నియోజకవర్గ పీటీసీ కొట్టే వెంకటేశ్వర్లు బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని కర్మ ఖర్చుల కొరకు కొండయ్య సతీమణి జయంతికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారి కుటుంబానికి, పిల్లలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించడం జరిగింది. వింజమూరు మండల జనసేన పార్టీ నాయకులు ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యకళాశాలల్ని ప్రవేటికరిస్తే ఊరుకొనేనమస్యేలేదు



**బిట్రగుంట, నవంబర్ 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్యకళాశాలల్ని ప్రవేటీకరించడాన్ని తమ పార్టి ఎట్టిపరిస్థి తుల్లోను ఊరు కొనేపరిస్థితేలేదని కావలి వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజి శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. బోగోలు మేజర్ పంచాయతీలోని కప్పరాళ్ళతిప్పలో బుధవారం ప్రభుత్వ వైద్యకళాశాలల్ని ప్రవేటీకరిం చేందుకు వ్యతిరేకంగ కోటిసంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగ మాట్లాడుతు తమ ప్రభుత్వ హయాంలో ప్రతి పేదవాడు వైద్యవిద్యను అభ్యసంచాలనే ఉద్దేశ్యంతో 17ప్రభుత్వ వైద్యకళాశాలలను మంజూరుచేసి నిర్మాణాలు ప్రారంబిస్తే వాటిని పూర్తిచే యాల్సిందిపోయి 17మెటికల్ కళాశాలల్ని ప్రవేటు వ్యక్తులకు అప్పజెప్పడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.దీనివల్ల వైద్యవిద్య పేదవాడికి అందని ద్రాక్షపండులాగ తయారౌతుందని విమర్శించారు.ఈనిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతు మాజి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు రాష్ట్రంలో కోటిమంది సంతకాలతో రాష్ట్ర గవర్నర్‌ను కలసి వినతిపత్రం అందజేస్తా మాన్నారు .ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘుయాదవ్,ఎంపిటిసి ఎకె సుందర్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఉన్నగుంతలను బాగుచేసిన మోడల్‌స్కూల్ యన్.సి.సి. విద్యార్థులు





**కలిగిరి, నవంబర్11, ప్రభాతవార్త;**కలిగిరి నెల్లూరు రహదారి వెంట పెద్దపెద్ద గోతులు పడి నీరు నిలవ ఉంటుంది. వచ్చిపోయే వాహనాలు గుంతల్లో దిగి ఇబ్బందులను ఎదుర్కొం టున్నా యి. అధికారులు గానీ, సంభంత అధికారులు ,నాయకులు అందరూ చూసేవారేకానీ ఈ గుం తలను పూడ్చేవారులేరు. ఈ రహదారిన ప్రతి రోజూ పదులసఖ్యలో ఇసుక టిప్పర్లు అధిక లోడులతో తిరుగుతుం టాయి. దీని తో రోడ్లు గుల్లైనాయి. కలిగిరి మోడల్‌స్కూలు ప్రాతంలోనూ రోడ్డుదెబ్బతిని పెద్దపెద్దగోతులు ఏర్పడ్డాయి. మోడల్‌స్కూల్ ఉపాధ్యాయుల ఆలోచనలతో చిన్న పిల్లలైనా పెద్దమనస్సుతో బుదవారం ఈ గుంతలను తమ శ్రమ శక్తితో పూడ్చి చిన్నపిల్లఐనా పెద్దమనస్సున్నవారుగా చాటిచెప్పారు. మోడల్‌స్కూలు యన్‌సిసి విద్యార్థులు బుదవారం పాఠశాల ఉపాధ్యాఉల సహకారంతో రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చినారు. దీనితో ఆరహదారిన పోయే వాహన దారులు శబాష్ విద్యార్ధ లారా!అంటూ కొనియాడారు. ఈకార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్స్‌పాల్ శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మంది రంలో ఐటీడీఏ ద్వారా మండలంలోని ఆధార్ లేని గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని మండలంలోని గిరిజనులు సద్విని యోగం చేసుకున్నారని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. ఇప్పటికే గిరిజనుల కోసం పలు మార్లు ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా ఆధార్ లేకపోతే వారి వారి వివరాలను సచివాలయ ఉద్యోగులు సేకరించాలన్నారు. త్వరలో సచివాలయాల వారీగా గిరిజన కుటుంబాల సర్వే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ తదితరులు ఉన్నారు.

## జిల్లాలో యూరియా కొరత రానీయకుండా ముందస్తు ప్రణాళిక



**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 5, ప్రభాతవార్త :** జిల్లాలో రబీ సీజన్‌కి అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచామని, రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ పి.సత్యవాణి తెలిపారు. బుధవారం నెల్లూరులోని తన ఛాంబర్లో వార్త ప్రతినిధితో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం జిల్లాలో 94,500 టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు. మరో 24 వేల టన్నుల యూరియాను అదనంగా దిగుమతి చేసుకుంటున్నామని చెప్పారు. నవంబర్ 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు 3 వేల టన్నుల యూరియా నెల్లూరుకు చేరిందన్నారు. యూరియా పొందేందుకు రైతులకు అవసరమైన గుర్తింపు కార్డులను రైతు సేవా కేంద్రాల్లో పొందాలని సూచించారు. అలాగే యూరియా రైతు సేవా కేంద్రాలు, సొసైటీలు, ప్రైవేటు డీలర్స్ వద్ద అందుబాటులో ఉందన్నారు. ఎవికైనా యూరియా అందకపోతే రైతు సేవా కేంద్రాల ద్వారా తెలియజేయాలన్నారు. రైతులకు అవరమైన విత్తనాలపై కూడా సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. నార్లు పోసుకునే రైతుల కోసం కేఎన్‌ఎం-163, ఆర్ఎన్ఆర్-15048, బీపీటీ- 5204 రకం విత్తనాలు సబ్సిడీపై అందిస్తున్నామని తెలిపారు. అలాగే కంది, వేరుశనగ విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. జిల్లా కేంద్రం నుంచి మండలాలకు సరఫరా చేయగా, నవంబర్ 5వ తేదీకి యూరియాతో పాటు ఇతర కాంప్లెక్స్ ఎరువులు, డీఏపీ, పొటాషియం, కంపోస్టు ఎరువులు మొత్తంగా 41,446.907 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని వివరించారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు అభినందనలు తెలియజేసిన పీహెచ్‌పీ, రూడ్స్ నాయకులు



**నెల్లూరు, నవంబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** వైద్యుల సంక్షేమానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దిక్సూచిలా పని చేస్తూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని పీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. నూతనంగా ఎన్నికైన ఐఎంఏ అధ్యక్షులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ మస్తాన్ భాష, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ రామ్మోహన్ లను బుధవారం నెల్లూరులోని జీజీహెచ్‌లో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. తమ శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ ఐఎంఏ నెల్లూరు బ్రాంచ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఐఎంఏని మరింత ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారనడంలో అతిశయోక్తి లేదన్నారు. వైద్య విధానంలో నూతన పక్రియలు తెలియజేసేందుకు కూడా ఐఎంఏ ఎంతో తోడ్పడుతుందన్నారు. అనంతరం ఐఎంఏ అధ్యక్షులు ఎస్‌కే మస్తాన్ భాషా మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ క్లిష్టతరమైన అత్యవసర కేసులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేసి రోగి ప్రాణాలను నిలబెట్టాలని గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే అందించి సత్వరం వారికి మెరుగైన చికిత్స కోసం దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి సిఫార్సు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, కే.రామ రాఘవయ్య, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌వి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పౌర్ణమి గరుడసేవ



**బిట్రగుంట, నవంబర్ 5, ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి కార్తీక పౌర్ణమి గరుడసేవ బుధవారం జరిగింది. ఈసందర్భంగ శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి గరుడవాహనంపై ఉంచి ఈఉత్సవాన్ని కనుల పండుగగ నిర్వహించారు.ఈఉత్సవానికి ఉభయకర్తలుగ కొండబిట్రగుంటకు చెందిన పులి శ్రీనివాసులు,ఆయన సతీమణి విజయలక్ష్మి,పులి వెంకట వినోద్‌కుమార్,ఆయన సతీమణి గాయత్రి వ్యవహరించారు.ఈగరుడ మహోత్సవాన్ని తిలకించేందుకు బోగోలు,కావలి చుట్టుప్రక్కల గ్రామాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .కొండ బిట్రగుంటలో ప్రతినెల పౌర్ణమిరోజున టిటిడి తరహాలో ఇక్కడ గరుడసేవ ఉత్సవాన్ని నిర్వహిస్తుండడం తెలిసిందే.ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాదికారి అరవ రాధాకృష్ణ మాజి ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీరామ్‌మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## గోగుల రాజయ్యను ఓదార్చినరామిరెడ్డి



**బిట్రగుంట, నవంబర్ 5, ప్రభాతవార్త :** బోగోలు మండలం కపపరాళ్ళతిప్పకు చెందిన సీనియర్ వైసిపినేత గోగుల రాజయ్య కుటుంబాన్ని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ శాసన సభ్యుడు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి బుధవారం సందర్శించాడు.గత మూడు నెలలక్రిందట రాజయ్య కుమారుడు గోగుల సుధీర్ కనపడకపోవడంతో తీవ్ర క్షోబకుగురైన రాజయ్యను పరామర్శించి ధైర్యంగ వుండాలని సూసిం చాడు.మీకుమారుడెక్కడున్న తిరిగి వస్తాడని ఆందోళన పడాల్సిన పనిలేదని హితవుపలికాడు. ఆయనవెంట వైసిపి మండల కన్వీనర్ మద్దెబోయిన వీరరఘుయాదవ్,ఎంపిటిసి ఎకె సుందర్‌రాజ్ తదితరు0లున్నారు.

## శివాలయాలలో కార్తీక పౌర్ణమిశోభ



**జలదంకి, నవంబర్ 5, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి సందర్బంగ జలదంకి మండలంలోని శివాలయాలు బుధవారం భక్తులతో కిటకిటలాడాయి.భక్తిశ్రద్దలతో సాగిన ఈ వేడుకలకు వేకువజామునుంచే భక్తులు అదికసంఖ్యలో హాజరైనారు.మండలంలోని జలదంకి, బ్రాహ్మణ క్రాక, చామదల,చోడవరం,గట్టుపల్లి,చినక్రాక గ్రామాలలోని శివాలయాలలో కార్తీక దీపాలు వెలిగించారు.స్వామివారి దర్శనంకోసం బారులు తీరారు.హర హర మహదేవ శంబోశంకర అన్న నినాదాలు మార్మోగాయి. ఈ శోభకుతోడు జలదంకి శ్రీజానకిరామలింగేశ్వరస్వామి ఆలయానికి అయ్యప్ప మాలధారణ భక్తులు భారిసంఖ్యలో తరలిరావడంతో ఆప్రాంతం కిక్కిరిసింది.

### 30వ వార్డులు మెడికల్ కాలేజిలు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**కావలి, నవంబర్ 5, ప్రభాతవార్త :** పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించాలనే లక్ష్యంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రవేటికరణ చేస్తున్నందున అందుకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కావలిలోని 30 డివిజన్‌లో నిర్వహించారు. కావలి నియోజకవర్గం వైయా స్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలతో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి, సూచనల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,వార్డు ఇన్‌చార్జ్ కనమర్లపూడి వెంకట నారాయణ ఆధ్వర్యంలో 30వ వార్డు నందు కోటి సంతకాల కార్యక్రమాన్ని ఉద్యమం చేపట్టడం జరిగింది. వార్డులో ప్రజలు స్వచ్చందంగా తరలివచ్చి సంతకాలు చేసిన సందర్భంగా వారికి కనమర్లపూడి ధన్యవాదాలు తెలిపారు. సంతకాల అనంతరం ఈ సంతకాలను పట్టణ ఆధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డికి ఆందజేయడం జరిగింది. 30వ వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు, పాల్గోన్నారు.

## సముద్ర స్నానానికి వచ్చే భక్తులు జాగ్రత్తలు పాటించాలి



**కావలి, నవంబర్ 5, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానానికి వచ్చే భక్తులు, ప్రజలు జాగ్రత్తలు పాటించి సురక్షితంగా వెళ్ళాలని కావలి డిఎస్పీ పి. శ్రీధర్ కోరారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా కావలి మండలంలోని సముద్ర ప్రాంతాలైన తుమ్మలపెంట, కొత్త సత్రం, చెన్నా యపాళెం బీచ్‌లలో మాత్రమే సముద్ర స్నానాలకు అనుమతించడం జరుగుతుందన్నారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని పూజా కార్యక్రమాల్లో పాల్గోని పుణ్యస్నానాలు చేయాడం జరిగింది. ఈ బీచ్‌లను బుదవారం కావలి డిఎస్పీ శ్రీధర్ పరిశీలించి భక్తులకు తగిన సలహాలు ,సూచనలు ఇవ్వడం జరిగింది. ఎటువంటి ప్రమాదాలు జరగకుండి ముందస్తు చర్యల కోసం బారికేడ్లు, డ్రోన్స్, మైక్ సెట్, స్విమ్మర్స్, బోట్లు సిద్ధం చేయడం జరిగిందన్నారు.గత సంవత్సరం ఐదు,అరు వందల మంది సముద్ర స్నానాలకు వస్తే ఈ ఏడాది దాదాపు 5 వేల మంది రావడం జరిగిందన్నారు. పౌర్ణమి సందర్బంగా సముద్రాలలో అలల తాకిడి ఎక్కువగా వున్నందున ఎక్కువ లోతుకు వెల్లకుండా బయటి నుండి పూజా కార్యక్రమాలు చేపట్టి స్నానాలు ఆచరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సము ద్ర స్నానాలు జాగ్రత్తగా చేసుకోని ప్రశాంతంగా వెల్లాలని కోరారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రజలకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ జి. రాజేశ్వరరావు, ఎస్సై తిరుమల రెడ్డి, మెరైన్ ఎస్సై జానకి రామి రెడ్డి, పోలీస్, మెరైన్ సిబ్బంది వున్నారు.

## అయ్యప్ప ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



**వింజమూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** వింజమూరులోని ప్రసన్నారెడ్డి నగర్‌లో వేంచేసి ఉన్న హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలోని ఓంకారేశ్వర శివలింగంనకు విశేష ద్రవ్యములతో విశేష పూలతో అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేకంగా స్వామివారికి బుధవారం అన్నాభిషేకం జరిగింది. తదుపరి అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు గావించి భారీ అన్నదాన కార్యక్రమంను బత్తుల బాలమురళి వారి ధర్మపత్ని వెంగమ్మ కుమార్తెలు ప్రవీణ, మనస్విని కుమారుడు శాండిల్ సౌరి తల్లి దొరసానమ్మ ఆధ్వర్యంలో అన్నదానం గావించారు. అదే విధంగా సాయంత్రం లక్ష దీపోత్సవం, జ్వాలాతోరణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ కరకల మాలకొండరెడ్డి, గురుస్వాములు, సీహెచ్ వసంతరావు, మస్తాన్‌రెడ్డి, ఏసీడీసీ ప్రసాద్ స్వామి, కొంకల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హైజంప్ పోటీలకు కరుణామయి విద్యార్థి



**రాపూరు, నవంబర్ 5, ప్రభాతవార్త** : మండలంలోని గోనుపల్లి గ్రామంలోని శ్రీ కరుణామయి విద్యాల యానికి చెందిన పామర్రి చైతన్య రాష్ట్రస్థాయి హైజంప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యా యుడు మస్తాన్ రావు బుధవారం తెలిపారు. 10వ తరగతి చదువుతున్న చైతన్య జిల్లా స్థాయి హైజంప్ అథ్లెటిక్స్ పోటీలలో గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాల నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన చైతన్యను పాఠశాల నిర్వాహకులు పులిపాటి విజయ్ భరత్ ప్రత్యేకంగా అభినందించినట్లు ఆయన తెలిపారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి



**సైదాపురం, నవంబర్ 5, ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన పాటించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఎంవీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పోతేగుంట, చాగణం, చాగణంరాజుపాలెం గ్రామాల్లో ఉన్న సచివాలయాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలను, పలు రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించాలని తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు



**సైదాపురం, నవంబర్ 5, ప్రభాతవార్త** : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పీజీఆర్ఎస్)లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు, సమస్యలపై క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సైదాపురం, పొదలకూరు, రాపూరు, మనుబోలు మండలాలకు సంబంధించి పీజీఆర్ఎస్ నోడల్ అధికారి అసిఫా తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పీజీఆర్ఎస్‌కు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు అందిన వాటిని సమగ్రంగా పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకుని పరిష్కరించాలని తెలిపారు. సైదాపురం మండలం నుంచి జిల్లా కేంద్రానికి సుమారు 16 ఫిర్యాదులు రావడం జరిగిందని, వాటిని పరిశీలించామని తెలిపారు. ఈ ఫిర్యాదులో ఒక ఫిర్యాదు మాత్రం అసంపూర్తిగా ఉందని, దీనిపై స్థానిక వీఆర్వోను విచారించామని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఇచ్చిన అర్జీలను పరిశీలించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. గ్రామ వీఆర్వోలతో, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె వెంట తహసీల్దార్ ఎం.సుభద్ర, మనుబోలు తహసీల్దార్ ఈగ రమాదేవి, ఆర్ఐ ప్రదీప్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ని సత్కరించిన ప్రసాద్ రెడ్డి



**కావలి, నవంబర్ 5, ప్రభాతవార్త :** కావలి పట్టణంలో తుఫాన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొన్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సైక్లోన్ ఫైటర్ అవార్డును కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ అందుకోవడంజరిగింది. ఈ సందర్భంగా కావలి పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ నోటి ప్రసాద్‌రెడ్డి బుధవారం మున్సిపల్ కార్యలయంలో శ్రావణ్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నోటి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ తుఫాన్‌సమయంలో చేసిన సేవలను గుర్తించి రాష్ట ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అవార్డును అందించి సత్కరించడం సంతోషంగా వుందన్నారు. కావలి శాసన సభ్యుడు దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి, సహకారంతో కావలి పట్టణంలో సమర్ధవంతంగా తుఫాన్‌ను ఎదు ర్కోవడం జరిగిందన్నారు. రానున్న రోజులలో మరెన్నో అవర్డులు, సత్కారాలు ఆయన అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోకసత్తా నాయకులు ఎం.మాలకొండా రెడ్డి, తదితరులున్నారు.

## దుర్గాభవాని సమేత అభయలింగేశ్వర స్వామిని దర్శించుకోని సోమిరెడ్డి



**వెంకటాచలం, నవంబరు5 ప్రభాతవార్త** వెంకటాచలం మండలం, కాకుటూరు సమీపంలోని శ్రీ దుర్గాభవాని సమేత అభయ లింగేశ్వర స్వామిని కార్తీక పౌర్ణమి సందర్భంగా బుదవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భం గా సోమిరెడ్డి కళశాల ఊరేగింపులో పాల్గొని అభయ లింగేశ్వరునికి తన స్వహస్తాలతో అభిషేకం నిర్వహిం చారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ మర్యాదలతో ఆయనకు అర్చకులు, నిర్వాహకులు ఘనసత్కారం నిర్వహించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలను ఆందించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ పౌర్ణమి పర్వదినం సందర్భంగా భారీగా తరలి వచ్చిన భక్తులతో కలసి శివయ్యను దర్శిం చుకునే భాగ్యం తనకు కల్గిందన్నారు. శ్రీ అభయలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారం ఎప్పుడూ వుంటుందన్నారు. శివాలయం వున్న అటవీ భూమి 2.50 ఎకరాలకు ప్రత్యా మ్నాయంగా రెండింతల విస్తీర్ణం భూమిని ఇచ్చేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. అటవీశాఖ అనుమ తులు మంజూరైతే అద్భుతంగా ఆలయం నిర్మించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు.ఈ ప్రాంతంలో నగర వనాన్ని మోడల్‌గా తిర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఓ వైపు అడవిలో శివాలయం, మరో వైపు నగరవనంతో ఈ ప్రాంతం ప్రముఖ క్షేత్రంగా విరాజిల్లాడం ఖాయమని ఆయన తెలిపారు. ఈయన వెంట ఆలయ కమిటీ ఛైర్మన్ రామ్మూర్తి, కమిటీ సభ్యులు నాగిరెడ్డి, నాయకులు, మండలాధ్యక్షులు రాధా రెడ్డి, రాధాకృష్ణ నాయుడు, నాగార్జున రెడ్డి, నగేంద్ర ప్రసాద్ యాదవ్, బమ్మి సురేంద్ర, డబ్బుగుంట సురేంద్ర, కమలాకర్,పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి సేవలో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



**కోవూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** కార్తీక మాసం సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే, టిటిడి పాలక మండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందచేశారు. పై కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, అడపాల అనీష్ రెడ్డి, కోడూరు రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధేశ్వరాలయంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రత్యేక పూజలు



**ముత్తుకూరు, నవంబర్ 5, ప్రభాతవార్త** కృష్ణ పట్నం పంచాయితీలోని శ్రీ కామాక్షి సమేత సిద్ధే శ్వర స్వామి ఆలయంలో సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు రాగాల శివకృష్ణ, బొనిగి ఆనందయ్య, దేవస్థానాల ఛైర్మన్ మామిడాల శ్రీనివాసులు, అర్చకులు గూడలి నగేష్ శర్మ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వారిని దర్శనం చేసుకోవడం పూర్వ జన్మ సుకృతం అన్నారు. త్వరలో ధర్మకర్తల ఛైర్మన్, కమిటీలను కూడా అధికారికంగా ప్రకటిస్తామని అన్నారు. సిద్ధేశ్వర స్వామి వారికి 50 కిలోల బంగారం, 65 కోట్లు రూపాయిలు డిపాజిట్ ఉందన్నారు. రిలెయన్స్, జెన్‌కో పరిశ్రమలకు 516 ఎకరాలకు ఇవ్వడం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ఎకరాకు 7 లక్షల రూపాయిలు వరకు రైతులకు నష్టపరిహారం ఇప్పించామన్నారు. కళ్యాణ మండపం 6 కోట్లతో కట్టించేందుకు స్థల సేకరణ జాప్యం జరుగుతుందని, త్వరలో స్థలాన్ని సేకరించి కళ్యాణ మండపం కట్టిస్తామన్నారు. ఆలయ ఛైర్మన్ మామిడాల శ్రీనివాసులు, పోలయ్య, కోదండయ్య కలిసి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తారని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, కృష్ణాపట్నం స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టించుకోని పంచాయతీ పాలకులు
### - చిన్నారులకు అనారోగ్యాలు



**వింజమూరు, నవంబర్ 5, ప్రభాతవార్త** వింజమూరులోని పాతూరు ఆనందలహరి పాఠశాల రహదారిలోని చెత్తదిబ్బలుగా ఉండడం వల్ల దుర్వాసన వెదజల్లుతూ ఉండడంతో పిల్లలు అనారోగ్యం భారిన పడే అవకాశాలు ఉన్నాయి. చెత్త దిబ్బలు ఈ విధంగా ఉంటే రోగాలు రాకుండా ఎలా ఉంటాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలను పాఠశాలకు పంపాలంటేనే బాధగా ఉంటుందని, ఇలాంటి పరిస్థితులు పంచాయతీ అధికారులకు కానీ, సంబంధిత అధికారులకు కానీ కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పంచాయతీకి పాఠశాల ఉపాధ్యాయులు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికి పట్టించుకోవడం లేదని స్థానికులు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత ఆరోగ్యం విద్య సక్రమంగా ఉంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఆ ప్రాంత వాసులు అభిప్రాయపడుతున్నారు.

## కండక్టరుపై విచారణకు ఆదేశం
### వార్తకు స్పందన

**వలేటివారిపాలెం నవంబరు 5, ప్రభాతవార్త** ఒంగోలు ఆర్టీసీ డిపోకి చెందిన ఏపీ39యూఎల్ 5080 నంబరుగల బస్సులో సోమవారం విధుల్లో ఉన్న ఓ మహిళా కండక్టరు ప్రయాణికులు పట్ల దురుసుగా ప్రవర్తించిందని ఆరోపిస్తూ పలువురు ప్రయాణికులు సంబందిత అధికారులుకు,పలువురు పాత్రికేయులకు వినతిపత్రం పంపారు.ఈ నేపధ్యంలో బుధవారం 'ప్రయాణికుల పట్ల బస్సు కండక్టరు దురుసు ప్రవర్తన ' అనే శీర్షికన బుధవారం నెల్లూరు జిల్లా మినీలో వార్త ప్రచురితమైంది.ఇందుకు ఒంగోలు డిపో మేనేజర్ స్పందించారు. కందుకూరు డిపో మేనేజర్‌తో మాట్లాడారు. తదుపరి విచారించి తగిన నివేదిక ఇవ్వాలని ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్‌ను ఆదేశించినట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు.నివేదిక మేరకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా కోటి వత్తుల దీపాలతో పూజలు



**కోవూరు, నవంబరు 5 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్బంగా మహిళా భక్తులు బుధవారం ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్బంగా మహిళా భక్తులు కోటి వత్తులతో దీపారాధన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కార్తీక దీపాలతో కళకళలాడిన శైవక్షేత్రాలు





**కలువాయి నవంబర్ 5ప్రభాతవార్త** పవిత్ర కార్మిక మాసం పురస్కరించుకొని బుధ వారం కార్తీక పౌర్ణమి సందర్బంగా మండలంలోని అన్ని శైవక్షేత్రాలలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు., మండలంలోని శివాలయాలలో విశేష పూజల నిర్వహణ లో భాగంగా పెరమకొండలోని కైలాస గిరి నందు శ్రీజ్ఞానేశ్వరీ సమేత ముఖంతేశ్వర స్వామి ఆలయం నందు,యెదనపర్తిలోని శ్రీకంఠ మల్లేశ్వర స్వామి ఆలయంనందు తిరుమలపాడులోని ,శ్రీ స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి ఆలయ నందు, పర్లకొండలోని వన శివాలయం నందు కేశీ గోపవరంలోని ఓంకార ఆశ్రమం నందు కలువాయిలోని శ్రీరాజ రాజేశ్వరీ సమేత నీలకంఠేశ్వరస్వామి అలయం నందు,పెన్నబద్వేల్‌లోని రామలింగేశ్వరస్వామి ఆలయం నందు,కుల్లూరులోని గంగాధరేశ్వర ఆలయం నందు ,ఎర్రబల్లిలోని బోడి లింగాల ఆలయం నందు, భక్తులు కార్తీక దీపాలు పెట్టారు. వేకో జామునే పెన్నబద్వేల్‌లోని పెన్నానది సమీపంలో స్నానమాచరించి పూజలు చేసేందుకు అధిక సంఖ్యలు భక్తులు రావడంతో రాపూరు సిఐ సత్యనారాయణ ,ఎస్ఐ కోటయ్యలు ఎటు వంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నదితీర ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసిల్దారు డి.వెంకటేశ్వర్లు,డిప్యూటి ఎంపిడిఒ సిహెచ్ వరప్రసాద్‌రెడ్డితోపాటు పలువురు అధికారులు శివాలయంలో ప్రభుత్వ నిబంధనలను పర్యవేక్షించారు.

## రుద్రకోటలో ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ కార్యక్రమం



**కావలి, నవంబర్ 5, ప్రభాతవార్త** ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామం నందు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి సూచనల మేరకు కావలి రూరల్ మండల అధ్యక్షుడు జరుగుమల్లి జయ కుమార్ అధ్యక్షతన కావలి రూరల్ మండల ఇన్‌చార్జి బీజేపీ సీనియర్ నాయకులు జిల్లా టెలికాం అడ్వైజర్ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం పర్యవేక్షణలో బుధవారం ఈ సమావేశంలో మండల కమిటీ బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి శక్తి ప్రముఖుల సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో స్వదేశీ వస్తువులనే అందరూ వాడాలని కార్యకర్తలచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కుట్టుపోయిన బ్రహ్మానందం మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని తెలియజేశారు. ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మేకపోతుల మురళి, బండ్ల తిరుపతి, ప్రళయకావరి ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి బుచ్చింగారి శ్రీనివాసులు, శక్తి కేంద్ర ప్రముఖులు రఘు, బీజేపీ క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తలే పార్టీకి బలమైన పునాదులు

**కావలి, నవంబర్ 5, ప్రభాతవార్త:** బిజెపి కార్యకర్తలే పార్టీకి బలమైన పునాదులు అన్ని పలువురు బిజెపి నేతలు తెలియజేశారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్ రెడ్డి ఆదేశానుసారం కావలి పట్టణ ప్రవాస యోజన కార్యక్రమాన్ని బుధవారం బిజెపి కావలి ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడారు కావలి పట్టణంలోని పోలింగ్ బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు, అదేవిధంగా వివిధ మోర్చా కమిటీలు పూర్తిచేయాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. భారతీయ జనతా పార్టీ విలువలు సిద్ధాంతాలు కలిగిన పార్టీ అని తెలిపారు. పట్టణంలో పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు, ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. నరేంద్ర మోడీ పిలుపుతో ఆత్మ నిర్భరభారత్ ద్వారా ప్రతి ఒక్కరు స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించేటట్లు ప్రజలను జాగృత పరచాల్సిన అవసరం ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్తపై ఉందని తెలిపారు. రాబోయే ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని, వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ ,జిల్లా టెలికం అడ్వైజరి కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జీఎస్టీ మండలి సభ్యులు అమరా వెంకట సుబ్బారావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ఇన్చార్జి మామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జ్వాలా తోరణం



**బుచ్చి నవంబర్ 5 ప్రభాతవార్త** కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా బుధవారం సాయింత్రం జ్వాలా తోరణం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి రోజున జరిగే జ్వాలా తోరణం దర్శనం చేస్తే సర్వ పాపాలు తొలుగుతాయని జ్వాతాతోరణం భస్మం దరిస్తే భూతప్రేత పిశాల బాధలన్ని తొలిగిపోతాయని భక్తుల అపార నమ్మకం. ఈకార్యక్రమంలో భాగంగా చిన్న వెండి నందిసేవ ఉత్సవం వైభవంగా జరిగింది. దేవస్ధాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, పాలక మండలి సభ్యులు, భక్తులకు దర్శన క్యూలైన్స్, ఉచిత ప్రసాద వితరణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. దేవస్ధాన పాలక మండలి సభ్యులు , జొన్నలగడ్డ వరలక్ష్మీ, నక్కల శివకృష్ణా, సూరాయపాళెం ప్రత్యూషా, పాలూరు చాముండేశ్వరీ, ముంగర సుధాకర్, కొల్లపూడి శారద, ఆలయ అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

## హర హర మహాదేవా..శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు





**కలిగిరి,నవంబర్ 5, ప్రభాతవార్త;** హరహర మహాదేవ అంటూ శివాలయాలు మార్మోగా యి.ఓం నమ:శివాయా ,ఓంనమ:శివాయా అంటూ భక్తులు శివాలయాల్లో పోటెత్తారు. బుధవారం ఉదయం 5 గంటల నుండి శివాల యాల్లో శివనామస్మరణలు మార్మోగాయి. ప్రా త:కాలం సమయంలోనే భక్తులు అధికసంఖ్యలో శివుని దర్శనంకోసం ప్రజలు బారులు తీరారు.మహిళలు పెద్దఎత్తున కార్తీక దీపాలు వెలిగించి అలయ ప్రాగంణంలో దీపారాదనలు చేసి పూజలు చేశారు. జమ్మిచెట్టుకు, ఉసిరిక చెట్టుకు మ హిళలు దీపాలు వెలిగించి పూజలు చేశారు. శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు , పాలాభిషేకాలను విశేషంగా నిర్వహించారు.మం డలంలోని కలిగిరి, శిద్దనకొండూరు, అగ్రహారం తదితర చోట్ల శివాలయాల్లో ప్రత్యేక వేడుకలు నిర్వహించగా శిద్దనకొండూరులోని శ్రీ శిద్దేశ్వరస్వామి కొండపై గిరి ప్రదక్షణ కన్నుల పండుగగా జరిగింది. ఈకార్యక్రమం ఆలయ ధర్మకర్త పసుపులేటిరాము ఆద్వర్యంలో నిర్వహించగా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పాల్గొని వేడుకను కన్నులారా తిలకించారు.

## పద్మానాభ రెడ్డి కుటుంబ సభ్యులను పరమార్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, నవంబర్ 5, ప్రభాతవార్త :** కావలి వైకుంటపురంకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలవల్లి పద్మనాభరెడ్డి ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో బుదవారం వైయస్సార్ కాంగ్రెస్ కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు ఆర్పించడం జరిగింది. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరడం జరిగింది. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసి ధైర్యంగా వుండాలని కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల అండగా వుంటుందని తెలియజేశారు. ఈయన వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పాఈర్ట పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జడ్పీటీసి సభ్యులు జంపాని రాఘవులు, మాజీ కౌన్సిలర్ గుడ్లూరు మాల్యాద్రి, వేగూరు చిన పుల్లయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోసల గోపాల్ రెడ్డి, ద్రోణాదుల వెంకట్రావు, దయాకర్ రెడ్డి, మరియు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక పూర్ణిమ వేడుకలు పోటెత్తిన భక్తులు





**కోవూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** కార్తీక మాసంలో వచ్చే కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా మహిళా భక్తులు బుధవారం ప్రాత:కాలమునే శంభో శివ శంకర అంటూ శైవక్షేత్రాల వైపు దృష్టి సారించారు. స్థానిక గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈ పర్వదినం సందర్భంగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య మహన్యాస పూరక రుద్రాభిషేకాలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన మహిళా భక్తులు పెద్ద ఎత్తున కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేపట్టారు. వచ్చిన మహిళా భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యనిర్వాహణ అధికారి కృష్ణప్రసాద్, రుత్వికులు సుబ్బయ్య స్వామి, వంశీ స్వామి, సుబ్బారావు స్వామి, శ్రీనివాసరావు స్వామి, భక్తులు ఉన్నారు.

## కార్తీకం పరమ పవిత్రం
### - కార్తీకంతో సమానమైన మాసం లేదు





**కోవూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** అన్ని మాసాల్లో కార్తీక మాసం పరమ పవిత్రమైనదని కార్తీక మాసం అత్యంత పవిత్రమని, మహిమాన్వితమని ఆశ్రమపీఠాధిపతి శ్రీ హరితీర్థ స్వామి తెలిపారు. కోవూరు మం డలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న సత్యానంద ఆశ్రమంలో ఉన్న తారకేశ్వర మహదేవ స్వామికి బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినంసందర్భంగా మహన్యాస పూరక రుద్రాభిషేకం , పంచామృతాభిషేకం కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది మొత్తంలో మనం చేసే స్నానాల్లో కార్తీక స్నానం విశేషమైనదన్నారు. ఈ కార్తీక పౌర్ణమి రోజు ఆచరించాల్సిన విధులు శాస్త్ర సమ్మతంగా అత్యంత పుణ్యమైనవన్నారు. ఈ రోజున తులసి కోట వద్ద కానీ 365 రోజులకు ప్రతీకగా 365 ఒత్తులతో దీపం వెలిగించడం ఒక విశిష్ట సాంప్రదాయం అన్నారు. వీటి ప్రభావంతో కీటకాలు, పక్షులు ఉభయచరాలు ఏ రూపంలో ఉన్నా ఆ రూపంలోనే అవి మోక్షం పొందాలని తెలియజేశారు. మనుషులుగా మనకు వేదం చెపిపన మార్గంలో జ్ఞానం పొంది మోక్షం సాధించే అవకాశం ఉందన్నారు. కానీ మిగతా జీవరాశులకు అటువంటి అవకాశం లేదన్నారు. ఈ కార్తీక పౌర్ణమి రోజున మనలో ఉన్న అహంకారం ద్వేషం, అసూయ అనే వాటిని తొలగించి ప్రేమ, ధ్యానం లను వెలుగు రూపంలో ప్రసాదించాలని కోరుకోవాలన్నారు. ఈ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్ని కార్యక్రమాలకు ఉభయకర్తలుగా కొల్లారెడ్డి వెంకురెడ్డి కుమారులు, కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, సునీల్‌రెడ్డిల దంపతులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**కోవూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు మల్లికార్జున్‌రెడ్డి కుమారుడు విష్ణు-భావన వివాహ వేడుకలు ఇటీవల ఘనంగా జరిగాయి. ఈ మేరకు బుధవారం కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మల్లికార్జున గృహానికి వచ్చి నూతన దంపతులను ప్రత్యేకంగా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవం చేసిన కృష్ణ చైతన్య విద్యార్థులు



**బుచ్చి నవంబర్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని కృష్ణ చైతన్య విద్యాసంస్థల వారు అంబేద్కర్ భవనంతో కార్తీక దీపోత్సవం నిర్వహించారు. 300 మంది బాలికలు సాంప్రదాయ వస్త్రదారణతో కార్తిదీపాలు వెలిగించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కళాశాల డైరెక్టర్స్ ఆర్.వి కృష్ణారెడ్డి, పి.రానా ప్రమోద్‌రెడ్డి,డీన్ .రామాజనేయులు రెడ్డి, ప్రిన్సిపల్స్ ఎ.వి చిరంజీవి,పి.వి కిషోర్ అధ్యాపకేత బృందం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ ఆర్.వి కృష్ణారెడ్డి కార్తీకపౌర్ణమి గురించి విద్యారులకు వివరించారు.కార్తీక పౌర్ణమి మహాశివునికి అత్యంత ప్రీతికరమైన మాసమని తెలిపారు. కార్తీక పౌర్ణమిని దేవతల దీపావళిగా పిలుచుకుంటారని ఆయన తెలిపారు. మనం ఎంత స్థాయికి వెళ్లినా, ఎంత ఎత్తుకు వెళ్ళినా మన సాంప్రదాయాలు,సనాతన ధర్మాలు మరిచిపో కూడదని ఆయన విద్యార్దినులకు సూచించారు. హర... హర... మహదేవ .... ఓం నమః శివాయ అంటు బాలికలు కార్తిక దీపాలు వెలిగించి పరమేశ్వరుడ్ని భక్తి శ్రద్దలతో పూజించారు.

